## నేరము శిక్ష

నైట్‌షిఫ్టు డ్యూటీలో వున్నాడు డాక్టర్ కులకర్ణి.
హాస్పిటల్ అంతా రౌండ్స్ తిరిగొచ్చి, తన క్వార్టర్ చేరుకొని రిలాక్స్‌డ్‌గా కూర్చుని గ్లాసులో మద్యం ఒంపుకొని టీవీ ఆన్ చేశాడు.
హెచ్‌బిఒ ఛానల్‌లో ఏదో హారర్ సినిమా వస్తోంది. హారర్ సినిమాలు చూస్తుంటే థ్రిల్లింగ్‌గా ఫీలవుతాడు డాక్టర్.
మరునాడు ఆ కథలన్నీ తన మిత్రులకు చెప్పి భయపెడుతూ వుంటాడు.
వాళ్లు భయపడుతుంటే అతను ఆనందం అనుభవిస్తాడు.
అందుకే రెప్పకూడా వేయకుండా సినిమా చూడ్డంలో లీనమయిపోయాడు కులకర్ణి.

# సీరియల్ కిల్లర్

ఆదిత్య

సడన్‌గా టీవీ ఆఫ్ అయి గదంతా చీకటి ఆవరించింది. కులకర్ణి విసుగ్గా ఒళ్లు విరుచుకున్నాడు. ఎవరో తనను తాకుతున్నట్లు ఫీలయ్యాడు. ఒళ్లు ఝల్లుమంది. తన ప్రమేయం లేకుండానే 'ఏయ్... ఎవరూ..?' అంటూ అరిచాడు కులకర్ణి. ఆ చీకట్లో ఎవరివో వెచ్చటి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వినిపించాయి. వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి. శరీరం అంతా ఆపాదమస్తకం చమటతో తడిసిపోయాడు.

మళ్లీ... "ఎవరు నువ్వు? నీకేం కావాలి?" బిగ్గరగా అరిచాడు.

"నేనడిగింది ఇస్తావా?" గులకరాళ్లు దొర్లించినట్లు వచ్చిందా స్వరం.

అంటే ఖచ్చితంగా రెండో మనిషి ఈ గదిలో ఉన్నాడన్న నిర్ధారణకొచ్చాడు. అతని కంఠస్వరం గుర్తించకుండా ఇలా మాట్లాడుతున్నాడని గ్రహించాడు కులకర్ణి. ఏదో తెగింపు వచ్చి పరిగెత్తబోయాడు. విచిత్రం ఏదో వలలో చిక్కుకున్నట్లు కాళ్లు రెండూ కట్టి వేయబడ్డాయి. ఏం జరిగిందో తెలుసుకునే లోగానే కాళ్లు రెండూ లాగబడి అతను తలకిందులుగా వేళ్లాడుతున్నాడు.

★★★


అరగంటలో ఎస్ఐ సుమంత్ తన బృందంతో అక్కడున్నాడు. కులకర్ణి క్వార్టర్‌లో దృశ్యం బీభత్సంగా వుంది. చూస్తున్నవాళ్ల కడుపులో మెలితిప్పినట్లు అవుతోంది. కులకర్ణి శవం తలకిందులుగా వేలాడుతున్నది. మెడ సగం వరకు తెగి వుంది. అక్కడ దొరికిన 'ఎం' అన్న ఇంగ్లీష్ అక్షరం రాసిన కాగితాన్ని సేకరించి జాగ్రత్త చేసి, కులకర్ణి శవాన్ని పోస్టుమార్టంకు పంపడానికి నిర్ణయించుకున్నాడు. అప్పుడు గమనించాడు సుమంత్ కులకర్ణి కుడిచేతి బొటన వేలు కట్ చేయబడి వుంది.

డాక్టర్ కులకర్ణి శత్రువులెవరైనా ఈ పనిచేసుంటారని భావించాడు. ఆయన ట్రీట్‌మెంట్ చేసిన పేషంట్ల లిస్ట్ సేకరించాడు.

★★★

నగరంలో ప్రముఖ అడ్వకేట్ నారాయణ

దస్తూర్ ఆఫీస్ రూంలో తన పనిలో బిజీగా తల మునకలై వున్నాడు. అప్పుడు ఓ కుర్రాడు కొరియర్ పార్శిల్ వచ్చిందని ఓ ప్యాకెట్ ఆయనకందించి వెళ్లి పోయాడు. పని హడావిడిలో పడి ఆ ప్యాకెట్‌ను పక్కనే పడేసాడు. చీకటి పడిం తరువాత ఇంటికి బయలుదేరే ముందు కొరియర్‌లో వచ్చిన ప్యాకెట్ సంగతి గుర్తుకొచ్చింది. టేబుల్‌పై ఓ మూల పడి వున్న ప్యాకెట్‌ను చేతిలోకి తీసుకొని దానికున్న కవర్ విప్పదీశాడు. అందులోని వస్తువును చూస్తూనే భయంతో కెవ్వున కేకేశాడు. అతని కేక ఆ గదిలో ప్రతిధ్వనించింది. బయట ఎవరికీ వినిపించలేదు. కారణం ఆ గది తలుపులన్నీ బిగదీసి మూయబడి వున్నాయి.




మళ్లీ టేబుల్ మీద పడి వున్న వస్తువు వైపు భయం...భయంగా చూసాడు నారాయణ దస్తూర్.

అదో బొటనవేలు...

అదెవరిదో తన దగ్గరకు ఎలా వచ్చిందో అతనికి అర్థం కాలేదు. మైండంతా బ్లాంక్ అయిపోయింది. అలాంటప్పుడు కరెంట్ పోయింది. ఆ మసక వెలుతురులో తన ఎదురుగా ఎవరో నిల్చున్నట్లనిపించింది. భయంతో 'ఎవరూ... ఎవరూ' అంటూ కేకేశాడు. ఎలాంటి సమాధానం వినిపించలేదు. తన ఎదురుగా వున్న ఆకారం దగ్గరగా రావడం స్పష్టంగా కనిపించింది.

''ఆ బొటనవేలు నీ ఫ్రెండ్ డాక్టర్ కులకర్ణిది.....'' అన్న మాటలు వినిపించాయి.

''అంటే కులకర్ణిని చంపింది నువ్వా?.... వుండు... ఇప్పుడే పోలీసుల్ని పిలుస్తా'' అంటూ చీకట్లో తడుముకుంటూ టేబుల్‌పై వున్న టెలిఫోన్ రిసీవర్ అందుకున్నాడు.

అంతే నారాయణ దస్తూర్ నోటి నుంచి మృత్యు ఘోష వెలువడింది.

★★★

కోలాబాలోని నారాయణ దస్తూర్ ఆఫీసు ముందు ఆగి వుంది ఎస్ఐ సుమంత్ జీపు. నారాయణ దస్తూర్ ఆఫీసు గదిలోని కాగితాలన్నీ చిందరవందరగా పడి వున్నాయి. ఆ కాగితాల మధ్య పడి వుంది నారాయణ దస్తూర్ శవం. అక్కడంతా రక్తం మడుగు కట్టి వుంది. విచిత్రం నారాయణ దస్తూర్ కుడిచేతి బొటనవేలు కూడా కత్తిరించబడి వుంది. టేబుల్ మీద ఇంగ్లీష్‌లో 'ఎఫ్' అక్షరం రాసిన కాగితం కనిపించింది.

దాన్ని జాగ్రత్త పరిచాడు సుమంత్.

అడ్వకేట్ తీర్పు వల్ల శిక్షకు గురైన నేరస్తులెవరన్నా ఈ దారుణం చేసుంటారేమోనని నారాయణ దస్తూర్ చేపట్టిన కేసుల తాలూకు లిస్ట్‌లన్నీ సేకరించారు పోలీసులు. శవాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

ఇలా వరస హత్యలకు పాల్పడుతున్న సీరియల్ హంతకుడు ఎవరో అంతుపట్టని మిస్టరీగా మిగిలి పోయింది. అసలు డాక్టర్ కులకర్ణికి, లాయర్ నారాయణ దస్తూర్‌కు గల సంబంధం ఏమిటోనన్న కోణంలో విచారణ సాగించాడు సుమంత్.


అంతే కాదు రెండు శవాల దగ్గర 'ఎం', 'ఎఫ్' అక్షరాలకు అర్థం తెలిస్తే ఈ హత్యలకు కారణం తెలుస్తుందనిపించింది.

★★★

మరునాడు ముంబాయి నగరంలోని వార్తా పత్రికలన్నింటిల్లో 'సీరియల్ కిల్లర్' గురంచి ప్రముఖంగా ప్రచురించారు. పేపర్ చూస్తున్న సిటీ బ్యాంక్ మేనేజర్ బ్రిజ్‌మోహన్ భయంతో వణికిపోయాడు. ఇక తన వంతు వస్తుందనిపించింది. అందుకే ముందు జాగ్రత్తగా పోలీసులకు ఫోన్ చేశాడు.

అవతలి వైపు లైన్లో ఫోన్ అందుకున్న ఎస్ఐ

## ఫలించని కల



సావిత్రి ఆర్థికపరిస్థితి 1973 నాటికి బాగా క్షీణించింది. అలాగే ఆవిడ ఆరోగ్యం కూడా. అయినా కొందరు భాగస్థులను కలుపుకుని సావిత్రి ఆర్ట్ పిక్చర్స్ పతాకంమీద ఒక సినిమా తీయాలని ప్రయత్నించింది. విజయనిర్మల, కృష్ణంరాజు నాయికా నాయకులు. సావిత్రి ప్రధాన పాత్రధారిణి. దర్శకుడు బి.వి. ప్రసాద్. మోదుకూరు జాన్సన్ రచయిత. తన ఏకైక కుమారుడు సతీష్‌ను ఈ సినిమాద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయాలని సావిత్రి చాలా పరితపించింది. అప్పట్లో ఆ కుర్రాడు చాలా హుషారుగా వుండేవాడు. దేశాన్నంతా వూపేస్తున్న దమ్మారొ దమ్... పాటకు బ్రహ్మాండంగా డాన్స్ చేసేవాడు. కానీ, సావిత్రి కల నిజం కాలేదు. శారద స్టూడియోలోను, విజయా గార్డెన్స్‌లోనూ ఆ సినిమాకు కొంత షూటింగ్ జరిగి ఆగిపోయింది. కారణం మామూలే. ఆర్థిక ఇబ్బంది.

సుమంత్ 'హలో....' అంటూ పలకరించాడు.

"ఎస్ఐగారూ మీరు అర్జంటుగా ఓసారి సిటీ బ్యాంక్‌కు రావాలి...." అర్థించాడు బ్రిజ్‌మోహన్.

"ఎందుకు?"

"ఆ సీరియల్ కిల్లర్.... నా దగ్గరకొస్తాడని భయంగా వుంది...."

"సీరియల్ కిల్లర్" అన్న మాట వింటూనే అలర్ట్ అయ్యాడు సుమంత్.

"ఓకే... నే వచ్చేస్తున్నా గానీ మీ బ్యాంక్ ఎక్కడుంది?" అడిగాడు సుమంత్.

"నారీమన్ పాయింట్ దగ్గర...." చెప్పి ఫోన్ పెట్టేశాడు. నుదుట పట్టిన చెమటను తుడుచుకుంటూ సీట్లో వెనక్కి జారగిలపడ్డాడు.

అప్పుడే ఓ వృద్ధుడు మేనేజర్ ఛాంబర్‌లోకి అడుగుపెడుతూ...."నమస్కారం...." అంటూ చేతులు రెండూ జోడించి...

"నాపేరు అజయ్ అవస్థి...." అన్నాడు.

తెల్లగడ్డంతో స్వచ్ఛమైన ధవళ వస్త్రాలతో చూడగానే గౌరవ భావం కలిగించేలా ఉన్నాడు అతను.

"కూర్చోండి...." అంటూ తన ఎదురుగా సీటు చూపించాడు బ్రిజ్‌మోహన్.

"కొంచెం అవసరమైన పనిమీద త్వరగా వెళ్లిపోవాలి. మీ బ్యాంకులో ఓ లాకర్ తీసుకోవాలనుకుంటున్నాను..." అన్నాడు అజయ్ అవస్థి.

"అదేమంత భాగ్యం... ఈ ఫారమ్ ఫిలప్ చేయండి..." అంటూ ఓ అప్లికేషన్ అందించాడు.

ఓ అయిదు నిమిషాల తరువాత ...

లాకర్‌లో వున్న చెస్ట్ వైపు నడిచారిద్దరూ. చెస్ట్‌లో ప్రవేశించారిద్దరూ.

"బ్యాంకు రూల్స్ ప్రకారం మీరు లాకర్‌లో ఏం వుంచబోతున్నారో మాకు చూపించాలి..." అడిగాడు బ్రిజ్‌మోహన్.

అజయ్ అవస్థి చేతిలో చిన్న చెక్కపెట్టి వుంది.

"తప్పదంటారా...." అడిగాడు అవస్థి.

"బ్యాంక్ రూల్స్ అలా వున్నాయి..."

ఓసారి అటూ ఇటూ తల తిప్పిచూసాడా వృద్ధుడు.

"ఓహో... ఎవరన్నా చూస్తారనా మీ అనుమానం మీరేమీ భయపడాల్సిన పనిలేదు. ఇక్కడ మనిద్దరం తప్ప మరో వ్యక్తి లేడు. ఇదిగో నా చేతిలో వున్న రిమోట్ ఆపరేట్ చేస్తే గాని ఈ చెస్ట్ తలుపులు తెరుచుకోవు" అంటూ హామీ ఇచ్చాడు బ్రిజ్‌మోహన్.

"అయితే చూడు..." అంటూ బాక్స్ మూత తెరిచాడా వృద్ధుడు.

అందులోని వస్తువుల్ని చూస్తూనే బ్రిజ్‌మోహన్ గుండె ఆగినంత పనైంది భయంతో.

"ఏయ్ ఎవరు నువ్వు?" అంటూ అరవబోయాడు బ్రిజ్‌మోహన్. కాని అప్పటికే బ్రిజ్‌మోహన్ మెడను ఒడిసి పట్టుకున్నాడు అజయ్ అవస్థి.

ఓ చేత్తో తన పెట్టుడు గడ్డం తొలగించాడా వృద్ధుడు.

"ఓహ్... కరణ్ పాటిల్.... నువ్వా?" అన్నాడు ఆశ్చర్యంగా బ్రిజ్‌మోహన్.

"ఆ నేనేరా... మనం నలుగురం కలిసి ప్రారంభించిన 'మహారాష్ట్ర ఫైనాన్సింగ్ కంపెనీ' అంచెలంచెలుగా వృద్ధి చెందింది. నాకు తెలియకుండా నా వెనుక గోతులు తవ్వి కంపెనీ నష్టాలకు గురిచేసి కంపెనీ దివాళా తీసిందని ప్రచారం చేసారు మీరు ముగ్గురు. ఖాతాదారులందరిని నా పైకి ఉసిగొల్పారు. నా కుటుంబాన్ని కకావికలం చేసారు. నాకు ఎటూ దారిలేక ఆత్మహత్య చేసుకునేలా చేసారు మీ ముగ్గురు. నిజంగా ఆత్మహత్య చేసుకుందామని సముద్రంలో దూకాను. చావు కూడా నన్ను అపహాస్యం చేసింది. ఒడ్డుకు చేరాను. ఆ పరిస్థితుల్లో నేను కనిపిస్తే జనం రాళ్లతో కొట్టి చంపేసేలాగున్నారు. అందుకే ఓ సంవత్సరం అజ్ఞాతవాసంలో కాలం గడిపాను. మీరు ముగ్గురూ నేను పోయాననుకొని ఫైనాన్స్ కంపెనీలో డబ్బు కాజేసారు. మీలాంటి చీడపురుగులు బతక్కూడదు ..." అంటూ చేతిలోని కత్తి బ్రిజ్‌మోహన్ గుండెల్లో దింపడానికి చెయ్యి పైకెత్తాడు కరణ్ పాటిల్.

ఇంతలో 'ఢాం' అన్న తుపాకీ శబ్దంతో పాటు ఎస్ ఐ సుమంత్ అక్కడకు చేరుకున్నాడు.

"మిస్టర్ కరణ్ పాటిల్ మీకు జరిగిన అన్యాయానికి విచారిస్తున్నాం కానీ చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోకండి..... బ్రిజ్ మోహన్‌ని మేం అరెస్ట్ చేస్తాం..." అంటూ అరెస్ట్ చేశాడు సుమంత్.

"బ్రిజ్‌మోహన్ ఫోన్ చేయగానే మాకు అనుమానం వచ్చింది. మీరు నలుగురూ ఓ ఫైనాన్స్ కంపెనీ పెట్టారని, అది మూసేసారని, కరణ్ పాటిల్ అదృశ్యమయ్యాడనీ మా పరిశోధనలో తేలింది. న్యాయపరంగా మీకు అన్యాయం జరగకుండా చూస్తాం..." అంటూ హామీ ఇచ్చాడు సుమంత్.

కేసు విచారణలో వుంది.

★